# భారత్ పసిడి పంచ్.. 8 స్వర్ణాలు సొంతం



**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ గేమ్స్‌కు సన్నాహకంగా జరిగిన 56వ యూరోపియన్ బాక్సింగ్ గోల్ టోర్నీలో భారత బాక్సర్లు పసిడి పతకాలతో దుమ్మురేపారు. యూరప్‌లో ప్రాచీన టోర్నీగా గుర్తింపు పొందిన చాంపియన్ షిప్‌లో భారత బాక్సర్లు ఎనిమిది స్వర్ణాలు సహా మూడు రజతాలు, ఒక కాంస్య పతకంతో అదరగొట్టారు. ఈ సీజన్ ఇంటర్నేషనల్ సర్క్యూట్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన మన బాక్సర్లు.. ప్రత్యర్థులను చిత్తు చేస్తూ పతకాలు కొల్లగొట్టారు. మహిళల విభాగంలో లవ్లీనా బొర్గోహై(75కి), ప్రీతిపవార్(54కి), సాక్షి(51కి), ప్రియ(60కి) పసిడి పతకాలతో మెరువగా, పర్వీన్(65కి) రజతం దక్కించుకుంది. మహిళల 75కిలోల ఫైనల్లో లవ్లీన 5-0తో మెలిస్సా జెమిని(ఇటలీ)పై అలవోకతో గెలువగా, ప్రీతి 50తో జెస్సా మార్సెల్(ఫ్రాన్స్)ను చిత్తుచేసింది. సాక్షి 50తో మైసూన్ బరెగ(ఫ్రాన్స్)పై గెలువగా, బార్బోర మెక్సోవ(చెక్ రిపబ్లిక్)పై ప్రియ విజయం సాధించింది. పురుషుల కేటగిరీలో జాదుమని సింగ్(55కి), సచిన్(60కి), అంకుశ్(80కి), నరేందర్(90+కి) స్వర్ణాలు సొంతం చేసుకున్నారు.

## ఫిఫా వరల్డ్‌కప్‌లో ఈజిప్ట్ తొలి విక్టరీ

ఫిఫా వరల్డ్ కప్‌లో ఈజిప్ట్ విక్టరీ కొట్టింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 3–1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. ఓ దశలో వెనుకబడ్డ ఈజిప్ట్ ఆ తర్వాత పుంజుకుని వరల్డ్ కప్ హిస్టరీలో చరిత్ర సృష్టించింది. వరల్డ్ కప్‌లో అరంగేట్రం చేసిన దాదాపు 92 ఏళ్ల తర్వాత ఆ దేశం తొలిసారి మ్యాచ్ నెగ్గింది. ఈజిప్ట్ జట్టులో మొహమ్మద్ సలేహ్ కీలక ప్లేయర్‌గా నిలిచాడు. ఓ గోల్ చేయడంతో పాటు మరో గోల్కు అసిస్ట్ చేశాడు. వరల్డ్ కప్ చరిత్రలో తొలి సారి ఈజిప్ట్ ఓ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నది.

### స్వీడన్‌పై డచ్ ఘన విజయం.. జపాన్ చేతిలో ట్యునీషియా చిత్తు

ఆదివారం జరిగిన గ్రూపుఎఫ్ పోరులో నెదర్లాండ్స్ 5–1 తేడాతో స్వీడన్‌పై



ఘన విజయం సాధించింది. తమ తొలి పోరును జపాన్‌తో 2–2తో డ్రా చేసుకున్న నెదర్లాండ్స్..మలి పోరులో విశ్వరూపం ప్రదర్శించింది. స్వీడన్‌పై భారీ విజయంతో గ్రూపులో నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో దూసుకెళుతున్నది. స్వీడప్‌పై పోరులో అన్నింటా ఆధిపత్యం ప్రదర్శించిన నెదర్లాండ్స్ టీమ్లో బ్రియాన్ బ్రాబె(5ని, 17ని), క్యాడె గప్కో(47ని, 54ని) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, క్రిసెన్సియో సమర్విల్లె(89ని) మరో గోల్‌తో ఆకట్టుకున్నాడు. అంథోని ఎలంగ(59ని) స్వీడన్‌కు ఏకైక గోల్ అందించాడు. తమ తొలి పోరులో ట్యునీషియాను 5–1తో ఓడించిన స్వీడన్..నెదర్లాండ్స్‌పై పూర్తిగా తేలిపోయింది. ట్యునీషియాతో మ్యాచ్‌లో జపాన్ 4–0తో ఘన విజయం సాధించింది. అయాసె యుడా(31ని, 83ని) డబుల్ గోల్‌తో చెలరేగగా, దైచీ కమాడ(4ని), జున్య ఇటో(69ని) ఒక్కో గోల్ చేశారు.



## జైస్వాల్ ఔట్, కోహ్లీ ఇన్..

### ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు జట్టు ఎంపిక

ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు బిసిసిఐ భారత క్రికెట్ జట్టును ఆదివారం ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలో సమావేశమైన సీనియర్ సెలెక్షన్ కమిటీ 15 మందితో జట్టును ఎంపిక చేసింది. అఫ్గానిస్థాన్‌తో తాజాగా ముగిసిన వన్డే సిరీస్‌లో ఆకట్టుకున్న యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు చుక్కెదురు కాగా, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తిరిగి జట్టుకు ఎంపికయ్యాడు. అఫ్గన్‌తో ఆఖరి వన్డేలో ధనాధన్ సెంచరీతో జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించిన జైస్వాల్‌కు సెలెక్టర్ల నుంచి మొండిచేయి ఎదురైంది. ఐపిఎల్ సందర్భంగా గాయపడ్డ కోహ్లీ..ఈ వారంలో బెంగళూరు సిఒఇలో ఫిట్నెస్ పరీక్షలో పాస్ కావాల్సి ఉంది. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకున్న సెలెక్టర్లు అందుకు తగ్గట్లు టీమ్‌ను ఎంపిక చేశారు. 2023 వన్డే వరల్డ్ కప్ నుంచి దూరంగా ఉంటున్న సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా..ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు చోటు దక్కించుకున్నాడు. మరో వైపు అక్షర పటేల్ తిరిగి జట్టులోకి రాగా, ఇటీవలే అరంగేట్రం చేసిన ప్రిన్స్యాదవ్, హర్ష్దూబేకు నిరాశే ఎదురైంది. స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా బెర్తు ఖాయం కాగా, తెలుగు క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డి చోటు నిలుపుకొన్నాడు. జూలై 14, 16, 19 తేదీల్లో భారత్, ఇంగ్లండ్ వన్డే సిరీస్ జరుగనున్నది.

**జట్టు వివరాలు:** గిల్(కెప్టెన్), రోహిత్‌శర్మ, కోహ్లీ (ఫిట్నెస్ పరీక్షను అనుసరించి), అయ్యర్(వైస్ కెప్టెన్), రాహుల్, కిషన్, సుందర్, అక్షర్, నితీష్‌కుమార్, కుల్దీప్, బుమ్రా, ప్రసిద్, రానా, అర్ష్దీప్, గుర్నూర్ బ్రార్.

## యువతరంగం

మారుతున్న సాంకేతికతలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో యువత కీలక పాత్ర పోషించాలి. సాంకేతిక అవగాహన కోసం ప్రభుత్వ, ప్రైవేట్‌రంగాల చేస్తున్న కృషిలో యువత భాగస్వాములు కావాలి. భారత ప్రభుత్వం సాంకేతిక అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టింది. 2015లో ప్రారంభమైన డిజిటల్ ఇండియా ఉద్యమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సౌకర్యాలను విస్తరించడానికి గణనీయమైన ప్రయత్నాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ లిటరసీ కోసం పమిత్ర (పిఎంజిడిఐఎస్‌హెచ్‌ఎ) పథకాన్ని రూపొందించి అమ లు చేస్తున్నారు. స్కూళ్లలో విద్యార్థులకు సాంకేతికత పట్ల ఆసక్తి కలిగించేందుకు అటల్ ఇన్నొవేషన్ మిషన్ ద్వారా అటల్ టింకరింగ్ ల్యాబ్స్ (ఎటిఎల్) ఏర్పాటు చేస్తున్నారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డిసి) ద్వారా డిజిటల్ నైపుణ్యాలకు శిక్షణ ఇస్తున్నారు. కాగా, ప్రైవేటు రంగంలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్, టిసిఎస్ ఇగ్నైట్, గూగుల్ ఇంటర్నెట్ సాథీ వంటి కార్యక్రమాలు యువతలో టెక్నాలజీపై అవగాహన పెంచడంలో సహాయపడుతున్నాయి. వివిధ మల్టీనేషనల్ కంపెనీలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద సాంకేతికతను చేరువ చేయడంపై దృష్టి సారించాయి. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, సాంకేతికత పట్ల అవగాహన పెరగాల్సిన ప్రధాన వర్గం యువతే. ఎందుకంటే, యువతే భవిష్యత్ దేశ నిర్మాణ కర్తలు.వారు టెక్నాలజీని వేగంగా అర్థం చేసుకుని, వినియోగించగలరు. టెక్నాలజీని కేవలం వినియోగించడమే కాకుండా, సృష్టించగల సమర్థత యువతలో ఉంటుంది. టెక్నాలజీపై స్పష్టమైన అవగాహన పొందటం, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సైబర్ స్పేస్‌లో బాధ్యతాయుత ప్రవర్తనను కలిగి ఉండడం యువత లక్షణం కావాలి. టెక్నాలజీని సృజనాత్మకంగా వినియోగిస్తూ నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలి. తమ తోటి పౌరుల్లోనూ టెక్నాలజీపై చైతన్యం కలిగించడం బాధ్యతగా స్వీకరించాలి. భవిష్యత్తులో సాంకేతిక అవగాహన దిశభవిష్యత్తులో టెక్నాలజీ పట్ల అవగాహన మరింతగా కీలకమవుతుంది. దీని కోసం పాఠశాల స్థాయి నుంచే టెక్నాలజీని పాఠ్యాంశంలో భాగం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ మౌలిక వసతులు అందుబాటులో ఉండాలి. టెక్నాలజీ వినియోగం విషయంలో సామాజిక, ఆర్థిక అంతరాలను తొలగించేందుకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఎఐ, డీప్ టెక్, డేటా సైన్స్, బ్లాక్‌చెయిన్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందిన సాంకేతికతల పట్ల నేటి యువత ఆసక్తితో పాటు సమగ్ర అవగాహన కలిగి ఉండాలి. ఏదిఏమైనా సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన అనేది ఈ యుగంలో ప్రతి ఒక్కరికి అవసరం. అది ఉద్యోగ అవకాశాలను పెంచడంలో, జీవిత నాణ్యతను మెరుగుపరచడంలో, సామాజిక చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మారుతున్న ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే కేవలం పాఠ్య విజ్ఞానమే కాకుండా, దాన్ని అనుసంధానించే సాంకేతిక అవగాహన కూడా అవసరమే. యువత ఈ మార్పుకు నాయకులుగా ముందుకు రావాలి. ప్రభుత్వ, శిక్షణా సంస్థలు, విద్యా వ్యవస్థ, మాతృభాషా మీడియా – అందరూ కలిసి ఈ కార్యం వైపు అడుగులు వేయాలి.సాంకేతిక పరిజ్ఞానాన్ని అర్థం చేసుకుని, దానిని సమర్థంగా వినియోగించగల సమాజమే సమగ్ర అభివృద్ధి వైపు దూసుకెళుతుంది.

### మారుతున్న సాంకేతికతలో

# యువత భాగస్వామ్యం




## క్రమశిక్షణతోనే యువతకు భవిత




జీవితంలో క్రమశిక్షణ అత్యవసరం. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువతకు మరింత కీలకం. అభ్యాసం, నేర్పు, ఆచరణ అనే మూడు విభాగాలు యువతీయువకుల భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి. క్రమశిక్షణ అనేది అనేక నియమాలు, విధానాలు, వ్యవస్థల ద్వారా వ్యక్తుల లేదా సమూహాల ప్రవర్తనను నియంత్రించే ప్రక్రియ. నిజానికి ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ అవరమే. కానీ, విద్యార్థి దశ నుంచి క్రమంగా ఉద్యోగస్థుల స్థాయికి చేరుకునే దశలో దీని అవసరం రెట్టింపు అవుతుంది. కుటుంబం నుంచి, చుట్టూ ఉన్న సమాజం నుంచి అందే ప్రోత్సాహం సానుకూల క్రమశిక్షణ (పాజిటివ్ డిసిప్లిన్ ) అలవడే మార్గాలను నిర్మిస్తుంది. అదే విధంగా తప్పిదాలు సరిచేస్తూ, నియమాల ఉల్లంఘనను గుర్తుచేస్తూ, సరైన మార్గాం చూపేది దిద్దుబాటు క్రమశిక్షణ (కొహెర్సివ్ డిసిప్లిన్). ఈ రెండు రకాల్లోనూ క్రమశిక్షణను అలవాటు చేయడమే ప్రధాన లక్ష్యం. క్రమశిక్షణ లేని జీవితం అస్తవ్యస్తంగా మారుతుంది. అభ్యాసానికి అడ్డంకులు, సామర్థ్యానికి ఆటంకకాలు కలిగిస్తాయి. క్రమశిక్షణ ద్వారా సురక్షితమైన, సానుకూలమైన, మరియు ఉత్పాదక వాతావరణాన్ని సృష్టించవచ్చు. ఇది యువతలో సమయపాలన, బాధ్యత, సహకార భావనను పెంపొందిస్తుంది. విద్యాలయాలు లేదా ఉద్యోగ సంస్థలు.. ఎక్కడైనా సరే క్రమశిక్షణ నియమాలు స్పష్టంగా, న్యాయంగా అందరికీ సమానంగా వర్తించేలా ఉండాలి. అసాంఘిక కార్యకలాపాలకు, శారీరక లేదా మానసిక హింసకు పాల్పడకుండా ఉండడం కూడా క్రమశిక్షణ కిందకే వస్తుంది. ఆదర్శవంతమైన యువత తమ ముందు తరాలకు ఊతమవుతుంది. తన తర్వాత తరాలకు మార్గదర్శకం చేస్తుంది. క్రమశిక్షణ అందరి జీవితాల్లోనూ వెలుగు నింపుతుంది. యమాలను స్థిరంగా అమలు చేయడమే క్రమశిక్షణకు మూలం. వాస్తవానికి క్రమశిక్షణ పాటించడం అనేది కేవలం నియమాల అమలు చేయడానికి మాత్రమే పరిమితం కాదు. జీవితంలో సానుకూల వాతావరణాన్ని సృష్టించడానికి కూడా ఉపయోగపడుతుంది. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం కూడా. క్రమశిక్షణ అమలులో సమతుల్యత అవసరం. అతిగా కఠినమైన నియమాలు ఒక రకంగా అందరినీ భయాందోళనలకు గురి చేస్తాయి. అదే సమయంలో అతి స్వేచ్ఛ సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తుంది. అందుకే ఎవరికివారు సానుకూల క్రమశిక్షణను అలవరచుకుంటూ, మిగతా వారికి మార్గదర్శకులు కావాలి.

### ప్రస్తుత సంక్షోభ కాలంలో

# కమ్యూనిస్టుల పాత్ర కీలకం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**





**ప్రజాపక్షం/చుంచుపల్లి :** కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేయడమే కర్తవ్యమని, ప్రస్తుత సంక్షోభ కాలంలో కమ్యూనిస్టుల పాత్ర మరింత కీలకమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం, గౌతంపూర్ సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కొత్తగూడెం ఏరియా యూనియన్ ప్రతినిధులు, కార్యకర్తలకు ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులను సోమవారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వర్తమాన పరిస్థితుల్లో కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై మాట్లాడారు. ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులు కార్మిక చైతన్యానికి దోహదపడాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, నిర్వీర్యం అవుతున్నాయని, వాటి పరిరక్షణకు ఉద్యమాలే శరణ్యమన్నారు. ప్రభుత్వ రంగానికి తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థపై కేంద్రం కన్నేసిందని, ప్రైవేటీకరణ వైపు పరుగులు పెట్టిస్తోందని, ఈ పరిస్థితిలో సమిష్టి పోరాటాలతో సింగరేణిని రక్షించుకుందామని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్మిక సంక్షేమం, కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. యూనియన్ ప్రతినిధులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు అండగా ఉండాలని సూచించారు. ప్రస్తుత రాజకీయ, సమాజిక, ఆర్థిక పరిస్థితుల్లో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని కార్మికవర్గాన్ని కూనంనేని కోరారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా కార్మిక ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు, ట్రేడ్ యూనియన్‌ల బాధ్యతలు, కార్మిక హక్కుల పరిరక్షణ అంశాలపై ప్రసంగించారు. సింగు నర్సింహారావు చారిత్రక భౌతిక వాదం అంశంపై వివరించారు. వి.మల్లికార్జున రావు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులపై పడే ప్రభావాన్ని వివరించారు. కార్యక్రమంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, రమణమూర్తి, సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, క్రిస్టోఫర్, గట్టయ్య, సూర్య ప్రకాష్, సందబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వర రావు, హుమాయూన్, హీరాలాల్, గుమ్మడి వీరయ్య, భూక్యా రమేష్, ఎంఆర్‌కె ప్రసాద్, మధుకృష్ణ, కమల్, కిషోర్, చారి, భీమయ్య, అప్పారావు, బండారి, మల్లయ్య, మండల రాజేశ్వర రావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్**

**కలెక్టరేట్ ఎదుట సిపిఐ ధర్నా**

**ప్రజాపక్షం/కరీంనగర్ :** అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని సోమవారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో దాదాపు 600 ఇండ్లను చింతకుంట ప్రాంతంలో నిర్మాణం చేసి ఉన్నాయని, నిర్మించి దాదాపు పది సంవత్సరాలు కావస్తున్నా నేటికీ వాటిని అర్హులైన వారికి కేటాయించకపోవడం వల్ల అవి నిరుపయోగంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు వాటిని పంపిణీ చేయలేదని, తక్షణమే ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం రెవిన్యూ డివిజనల్ అధికారి షర్మిలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు, బీర్ల పద్మ,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కొట్టె అంజలి, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరుకోలు సదానందం, దుడ్డేల సమ్మయ్య, గామినేని సత్యం, చెంచల మురళి, నగునూరి రమేష్, నునావత్ శ్రీనివాస్, బాకం ఆంజనేయులు, ఈ.భారతి, కాల్వ శ్రీనివాస్, తంగెళ్ళ సదయ్య, కసిరెడ్డి సందీప్‌రెడ్డి, బోయిని విష్ణు, మమత, స్వాతి, భూక్యా ముని, స్రవంతి, గుర్రం సదానందం, బరిగెల విజయ్ పాల్గొన్నారు






### ప్రతి పేదవాడికి సొంతింటి కలే వామపక్షాల లక్ష్యం

**హనుమకొండ :** ప్రతి నిరుపేదకు ఇళ్లు, ఇంటి స్థలం సాధించడమే లక్ష్యంగా వామపక్షపార్టీల ఆధ్వర్యంలోమరో పోరాటానికి శ్రీకారం చుట్టనున్నట్లు హనుమకొండ, వరంగల్ జిల్లా వామపక్ష పార్టీల నేతలు ప్రకటించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల వామపక్ష పార్టీల సంయుక్త సమావేశం గాదె ప్రభాకర్ రెడ్డి, షేక్ బాష్మియా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ ఈ నెల 27న వాపపక్ష పార్టీల ఆధ్వర్యంలో 10 వేల మందితో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గుండ్ల సింగారం, గోపాలపురంలో అధికారులు ఎక్కడెక్కడ గుడిసెలు తొలగించారో అక్కడ తిరిగి గుడిసెవాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, ఎంసిపిఐ(ఐ)యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ఎంసిపిఐయు కర్ర రాజిరెడ్డి, సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాయకులు బొట్ల చక్రపాణి, సింగారపు బాబు, ఎంసిపిఐ(ఐ)యు జిల్లా నాయకులు మాలోత్ సాగర్, సిపిఐ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, నర్ర ప్రతాప్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలి

**రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**

**ప్రజాపక్షం/పాల్వంచ :** రైతాంగానికి గుదిబండ ఉన్న యూరియా యాప్‌ను ఎత్తివేసి, రైతుకు సరిపడా యూరియాను అందజేయాలని, పెంచిన ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. సోమవారం రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ కార్యాలయం చంద్రా రాజేశ్వరరావు భవన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణ చందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పోరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, వైఎస్.గిరి, శనిగారపు శ్రీనివాసరావు, వీసంశెట్టి పద్మజ, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, బానోత్ రవి, వాడె లక్ష్మి, బానోత్ రంజిత్, ఎస్ఎ.రహమాన్, గౌస్‌పాషా, కాకటి రవీందర్, బదావత్ శ్రీను, జర్పుల కిషన్, ఎడవల్లి క్రిష్ణ, బి.లింగస్వామి, భూక్యా హుస్సేన్, సర్వయ్య, ఎస్‌కే.గౌస్, ఎండి.జానీ, కాసీం, మాలోత్ సక్రు, ధర్మసోత్ రాందాస్, ఆదిలక్ష్మి, సంజీవరావు, కోమటి శ్రీనివాసరావు, తాటి నాగరాజు, ఆది నారాయణ, రామదుగు రామాచారి, రాజమ్మ, వెంకటమ్మ, పూలమ్మ పాల్గొన్నారు.

**సూర్యాపేట కలెక్టరేట్ :** వివిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బూర వెంకటేశ్వర్లు, అనంతుల మల్లీశ్వరి, రాంబాబు, చామల అశోఖ్, రావుల సత్యం, నీలం నాగభద్రం, జయ సుధ, కోమర్రాజు వెంకట్, పరికె భరత్ శెట్టి, మాతంగి నారాయణ, దుర్గ, తాళ్ళూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




**ములుగు :** రైతుల సమస్యలను పరిష్కరించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ములుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా, బానోత్ నారాయణ్ సింగ్, మామిడి నటరాజ్, మంకిడి కృష్ణయ్య, భూక్యా పురం సింగ్, వాసం రమేష్, రాజయ్య, మహేందర్, ఆగబోయిన పోతయ్య, వట్టం సమ్మయ్య, రాజు, రవీందర్, సమ్మక్క, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ :** రైతులకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి యూరియా యాప్‌ను ప్రభుత్వం వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోనే అందజేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు మాట్లాడుతూ చదువులేని రైతులు ఈ యాప్ ద్వారా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో బ్లాక్‌మార్కెట్‌ను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి తోడు యూరియా కొనుగోలు భారంగా మారిందన్నారు. యాప్ రద్దుచేసి రైతులకు అవసరమైన యూరియా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్లు జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జడల శ్రీనివాస్, యల్లావుల రమేష్, జడల వెంకన్న, జక్కుల రమేష్, మామిడి నర్సయ్య, కొనుగుపాటి వాసుదేవరావు, జనిగ నాగమణి, పున్నయ్య, చారి, జక్కుల శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు.








